కర్నూలు | నంద్యాల వార్త
4 అక్టోబర్ , 2023 బుధవారం పేజీలు 4

## పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించండి

**- 31,891 ధరఖాస్తులను వెరిఫికేషన్ చేయించాం : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను తీసుకొని ఇంటింటి విచారణ చేపట్టి ఓటర్ల జాబితా ప్రక్రియను పూర్తిచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, రాష్ట్ర చీఫ ఎలక్ట్రోరల్ అఫీసరు ముఖేష్‌కుమార్ మీనాకు నివేదించారు. మంగళవారం రాష్ట్రం నుంచి సిఇఒ విసి కాన్ఫరెన్స్ నిర్వహించారు. విసిలో జేసి టి రాహుకుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్‌ఓలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఫిర్యాదులపై విచారణ చేపట్టి పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పార్టీలు సూచించిన 11,113 డ్యూపికెట్, బదిలీ. మరణించిన ఓటర్లకు గాను 4376 ఓటర్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఫారం-6,7,8లకు సంబంధించి స్వీకరించిన 31,891 ధరఖాస్తులను పరిశీలించి జాబితాలో పొందుపరుస్తామన్నారు. సరే ్వలో పూర్తిస్తాయి విచారణ చేపట్టాలన్నారు.



ఎన్నికల కమిషనరు అదేశాల మేరకు 33,597 ఎపిక్‌కార్డుల జనరేసన్‌కు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. విసిలో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

## మా పిల్లలకు.. చదువు చెప్పండి సారూ..!

: సితమ్మతాండ గిరిజనుల వేడుకోలు
: ఆశ్రమ పాఠశాలలో అమలు కాని మెను
: పాఠశాలకు వెళ్లకుండ పోలం పనులకు గిరిజన పిల్లలు
: పట్టించుకోని ఉపాధ్యాయులు.. పాఠశాలకు లేని రెగ్యులర్ వార్డెన్
: అయ్యవార్లకు సెలవులే ముద్దు.. విద్యాభోధన వద్దు
: విద్యార్థులకు అందుతున్న విద్య అంతంతమాత్రమే




• వివరాలు 2లో





- చినబాబుకు తప్పని కేసుల బెడద..!
- కేడర్‌లో తగ్గుతున్న ధైర్యం
- న్యాయకత్వ లేమితో రంగులు మారుతున్న టీడీపీ రాజకీయం
- బ్రహ్మణి పార్టీ పగ్గాలు పట్టుకోక తప్పదా
- 23 రోజులుగా కారాగారంలో బాబు



## పెరుగుతున్న.. సానుభూతి..!

*కర్నూలు, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జైలులో ఉండడంపై గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకు సానుభూతి పెరుగుతుంది. రేపు మాపు అంటూ బాబును ఇన్ని రోజులు జైలులో పెట్టారన్న భావన చాలా వరకు వ్యక్తమవుతోంది. అదే సమయంలో పార్టీ కేడర్‌లో అయోమయం కూడా పెరుగుతుంది. ప్రస్తుతం బాబు కేసుల ఉచ్చులో ఇరుక్కున్నాడు... అదికాక ఆయన ఇప్పటికే వయోభారంతో ఉన్నాడు. చిన్న బాబుపై కూడా ర్త్రాష ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. ఆ కేసుల ప్రభావం ఎక్కడ వరకు దారితీస్తుందో తెలియడం లేదు. బాబు, చినబాబుల పరిస్థితి అలా ఉండటంతో తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం నెలకొంది.

• వివరాలు 2లో

## వలంటీర్ హత్య కేసులో.. తండ్రి, కొడుకు అరెస్ట్..!

- భార్యను వేధించాడనే నెపంతో హతమార్చిన వైనం
- బట్టలను కాల్చి పడేయాలని సలహా ఇచ్చినందుకు తండ్రి అరెస్ట్
- సీసీ కెమెరాలు, ఫోన్‌కాల్స్ ద్వారా చేధించిన పోలీసులు

2లో



**ఆదోనిటౌన్, అక్టోబర్03, ప్రభాతవార్త ;** గత నెల 21వ తేదీన జరిగిన వలంటీర్ హరిబాబు హత్య కేసులో టూటౌన్ పోలీసులు తండ్రి, కొడుకును అరెస్టు చేశారు. పట్టణ శివారు కాలనీ కావడంతో ఆధారాలు లేకుండా ఉన్న కేసులో సంఘటనా స్థలానికి చుట్టుపక్కల అమర్చిన సీసీ కెమెరాలు, ఫోన్ కాల్స్ వివరాల ద్వారా డీయస్పీ శివనారాయణస్వామి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, వన్‌టౌన్ సీఐ విక్రమసింహా..

## గంజాయి, మాదకద్రవ్యాలపై.. ఉక్కుపాదం..!

**- ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహారించండి**
**- పాతనేరస్థులపై నిఘా పెంచండి : జిల్లా ఎస్పీ**

**బండిఆత్మకూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:** గంజాయి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్ వార్షికోత్సవ తనిఖీల్లో భాగంగా బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో అన్నారు. పోలీస స్టేషన్‌లో సిబ్బందితో వందనం స్వీకరించారు. పోలీస్‌స్టేషన్ చుట్టుపరిసరాలు పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో పెండింగ్ కేసులను క్రైం రికార్డులు, కోర్టు డిస్పోజల్, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మారకద్రవ్యాలు, అసాంఘీక కార్యకలాపాలు, గుట్కా, మట్కాలపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను అదేశించారు. దొంగతనం జరిగిన కేసుల్లో రికవరీ ముద్దాయి అరెస్టు దర్యాప్తును పరిశీలించి త్వరగతిన రికవరీ చేయాలన్నారు పోలీస్‌స్టేషన్ పరిదిలోని రౌడీషిటర్లు, సస్పెట్లు, పాత నేరస్థులపై నిఘా పెంచాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులను సత్వరమే పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అనుమాన స్పందన మరణాలు, వరకట్న వేదింపులు, లైంగిక వేదింపులు, ఎస్సీ, ఎస్టీ, పోక్స్ కేసులపై అలసత్వం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నార. వాటి గురించి పలు సూచనలు చేశారు.

2లో



## రాష్ట్ర ప్రజలకు అండగా వైఎస్సార్ భీమా పథకం : మంత్రి జయరాం

**ఆలూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలకు అండగా వైఎస్సార్ భీమా పథకం ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో తమ ఇంటి సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలబడి వైఎస్సార్ భీమా కింద అప్పులను కోల్పోయిన వారికి రూ.10లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకున్నారు. మండల పరిధిలోని అరికెర, అరికెర తాండకు చెందిన 6గురు ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు సహజ మరణం, మరొకరు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న మంత్రి జయరాం సత్వరమే స్పందించి వారికి వైఎస్సార్ భీమాపథకం ద్వారా ఆ కుటుంబ సభ్యులకు పరిహారంగా చెక్కులను పంపిణీ చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సుగాలి రామకృష్ణనాయక్‌కు రూ.5లక్షలు, సహజ మరణం పొందిన సుగాలి వెంకటనాయక్, బోయ శీనప్ప, హంపయ్య, బడిగె గోపాల్, ములుగుందం లింగప్ప



కుటుంబ సభ్యులకు తలో రూ.లక్ష అందచేశారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న తమకు ఆర్థిక ఇబ్బంది రాకుండ భీమా అందించిన సిఎం జగన్‌కు, మంత్రి జయరాంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ గుమ్మనూరు నారాయణస్వామి, వైకాపా నాయకుడు వీరేష్ పాల్గొన్నారు.

**వాహనమిత్ర ఆటోడ్రైవర్లకు అండగా సిఎం జగన్ :** వాహనమిత్ర ఆటోడ్రైవర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అండగా ఉన్నారని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వాహనమిత్ర పథకం వల్ల లబ్ధిపొందిన ఆటోడ్రైవర్లు మంత్రి జయరాంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ బ్రతుకుబండి లాగేందుకు ఇబ్బంది పడుతూ ఆటో, ట్యాక్సీలను నడుపుకుంటున్న అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలను ఆదుకునేందుకు మన ప్రభుత్వంలో వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని సిఎం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ఏటా రూ.10వేలు అందచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగనన్న వరుసగా ఐదో ఏడాది 2,75,931మంది డ్రైవర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల ఖాతాలో రూ.276కోట్లు అందచేశారన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున మన ప్రభుత్వం మొత్తం రూ.13కోట్లను అందచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను త్వరగా పూర్తి చేయండి - జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** ఫేస్ 2 లో జరుగుతున్న రీ సర్వే పనులకు సంబంధించి గ్రామాలలో పెండింగ్ లో ఉన్న 22ఏ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులతో రీ సర్వే అంశం పై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పనులకు సంబంధించి ముఖ్యంగా ఫేస్ 2 లో 22ఏ పనులకు సంబంధించి ఒక దిగువపాడు గ్రామం తప్ప మిగిలిన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను అదేశించారు. 1323 భూ హక్కు పత్రాల పంపిణీ ఇంకా పెండింగ్ లో ఉన్నాయని ముఖ్యంగా కోడుమూరు మండలంలోని పులకుర్తి గ్రామంలో 941 భూ హక్కు పత్రాల పంపిణీ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని అదే విధంగా మిగిలిన మండలాలలో కొన్ని పెండింగ్ లో ఉన్న వాటిని కూడా ఈరోజు లోపు పూర్తి చేయాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎల్పిఎమ్ జనరేట్ చేయడంలో కూడా నిర్దేశించిన లక్ష్యాలను కొన్ని మండలాలు సాధించడం లేదని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వే కి సంబంధించి విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న డేటా ఎంట్రీ చేయడంలో కేటాయించిన సమయం కంటే ఎక్కువగా తీసుకుంటున్నారని నిర్దేశించిన సమయంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వెరిఫికేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి కౌతాళం, పెద్ద కడుబూరు, కల్లూరు, కర్నూలు రూరల్, సి.బెళగల్, హోళగుంద, నందవరం మండలాలలో స్థల సమస్య ఉన్న ప్రదేశాలను తనిఖీ చేసి ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను, ఎంపీడీవోలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు డైవర్షన్ పాలిటిక్స్.. ఉచ్చులో పడొద్దు : టీజి

**- ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలు కొనసాగించాలి**

**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో తెలుగుదేశం పాఈర్ట శ్రేణులు పడొద్దని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. మంగళవారం ధర్నాచౌక్ వద్ద జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ జరుగుతున్నాయని చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పటి నుంచి తాను చెబుతూనే ఉన్నానన్నారు. అందుకు నిదర్శనం చాల మంది ఓట్లు తొలగించబడ్డాయన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు అరెస్టు జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ముందుగా ఓట్లను చెక్‌చేసుకోవాలని తమకు చెందిన వారిని కూడ పరిశీలించాలన్నారు. తమకున్న సమయంలో ఓట్లు నమోదు చేసుకోవాలని సూచించారు. చంద్రబాబు అరెస్టుతో దీక్షలు, నిరసనలవరకే పరిమితం అవ్వకుండా ప్రజల్లోకి వెళ్లి అరెస్టు గురించి వివరించడం, రాష్ట్రంలో ఉన్న సమస్యలను తెలపడం టిడిపి మేనిఫెస్టో గురించి చెప్పి బాబు ష్యూరిటి బాండ్ పేపర్లు అందజేయడం వంటి కార్యక్రమాలన్ని రోజు చేయాలన్నారు. లేనియెడల ఈడైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో మనమంతా పడిపోయినట్లేనని శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. చంద్రబాబు అరెస్టుతో పెద్ద పెద్ద కంపెనీలు ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, కార్పొరేటర్ పరమేష్, నేతలు నాగవీరాంజనేయులు, ఊట్ల రమేష్, ఆనంద్ రాజు, ఇబ్రహీం, సత్రం రామకృష్ణుడు, చెన్న, పాల్‌రాజ్, ప్రభాకర్, నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష.. పేదప్రజలకు ఓ వరంలాంటిది..!

**- క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశం**
**- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**

ఆదోని, అక్టోబరు 3, ప్రభాతవార్త జగనన్న ఆరోగ్య సురక్ష..పేదప్రజలకు ఓ వరంలాంటిదని..ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ నందు ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల సమీపంలో జగనన ్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ప్రజలకు వరంలాంటిదని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో మున్సిపాలిటీలో రోజుకు ఒక క్యాంపు చొప్పున నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ క్యాంపులో స్పెషలిస్టుల ద్వారా వైద్యసేవలు అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు వద్దకు ప్రజలు చాలామంది వచ్చారని వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండ వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డికి సూచించారు. క్యాంపుల్లో రోగులకు నిర్వహిస్తున్న పరీక్షల గదులను, డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగుకు సంబంధించిన పరీక్ష గదిని సబ్ కలెక్టర్ తనిఖీ చేసి సంబంధిత మెడికల్ ఆఫీసర్లు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసి



పోషక విలువలను తెలియజేసే న్యూట్రిషన్ కౌంటర్‌లో ఏర్పాటు చేసిన కూరగాయలను, ఆకుకూరల కౌంటర్లను, మిల్లెట్స్ తో తయారుచేసిన వంటకాల ప్రదర్శన కౌంటర్లను సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు పరిశీలించారు. అనంతరం క్యాంపులోని మెడిసిన్ కౌంటర్లలో అవసరమైన మెడిసిన్స్ అన్ని వచ్చాయా.. లేదా..అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బంది లేకుండ ఎక్కడెక్కడ ఎవరు ఉన్నారు, పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారు అనే విషయాలు రోగులకు స్పష్టంగా తెలియజేస్తున్నారా..లేదా..అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులు సంతృప్తి చెందేలా వైద్యసేవలు అందించాలని సబ్ కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సాయిప్రసాదరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ శాంత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, కార్పొరేటర్లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలం రస్తా విషయమై దాడి..!

**కరూ ్నలు అర్బన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సి బెలగళ్ మండలంలో పొలుకల్లు గ్రామ వాసులకు ముడుమాల గ్రామ కుటుంబానికి మధ్యన పొలం వెళ్ల రస్తా విషయంలో గొడవలు జరిగాయి. ముడుమాల గ్రామస్థులు కోతుల కర్రెన్న అతని కుమారులు తిమ్మప్ప, భీమనాయుడు, సోమనాయుడు మధ్యాహ్నం పొలంలో పనులు చేస్తుండగా వీరిపై ఓర్వకల్లు గ్రామవాసుల కోతి రసూల్, మునేష్, రామాంజనేయులు, వాసు మరియు కొంతమంది కలిసి కర్రెన ్న అతని కుటుంబంపై దాడిచేసినట్లు కేసు రిజిష్టర్ చేశారు.



ఈదాడి బీమానాయుడు అతనికి బలమైన గాయాలు తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అతన్ని వెంటనే కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతనిపరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పూర్తి వివరాలకై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెరుగుతున్న సానుభూతి...!

**(తరువాయి)** ఇప్పటికే బాబు సతీమణి బువనేశ్వరి, చినబాబు భార్యామణి బ్రాహ్మణి రంగంలోకి దిగి నిరసనలు ఆందోళనలు అంటూ తమకు చేతనైన రీతిలో పార్టీని ముందుకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రత్యర్థి దెబ్బకు రాజకీయ చాణిక్యుడు అయిన చంద్రబాబే ఊచలు లెక్కబెడుతున్నాడు. అలాంటి పరిస్థితులలో ఇద్దరు నారీమణులు పార్టీని ఎంతవరకు నడిపి స్తారు అనే ఆలోచన ప్రారంభమైంది. ఇప్పటికే అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, చినరాజప్ప తదితర బడా నేతలు రంగంలోకి వచ్చినా కేడర్‌లో మాత్రం ధైర్యం రావడం లేదని చెప్పోచ్చు. దీంతో పార్టీలో సెకెండ్ కేడర్ లీడర్‌షిప్ లేకపోవడం పెద్ద సమస్యకు దారి తీస్తోంది. వాస్తవానికి చంద్రబాబు లేకపోతే చినబాబు న్యాయకత్వం కూడా పరిపోద్దన్న వాదన ఉంది. దీంతో ప్రస్తుతం ప్రజలలో పెరిగిన సానుభూతిని ఓటు బ్యాంకుగా మార్చుకునే అవకాశాలు తగ్గుతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాజకీయ కక్షతో కేసులు నమోదు చేశారని టిడిపి చెపుతున్నా.. కోర్టులు మాత్రం చంద్రబాబుకు బెయిలు ఇవ్వడంలో సెక్షన్లు లెక్కిస్తున్నాయి. అంటే కోర్టుకు సమర్పించిన నివేదికలో సిఐడి బలమైన ఆధారాలని పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికీ 23 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. గత నెల 10వ తేదీ ఆయన అరెస్టు చేయగా ఒకరోజులో బెయిల్ వస్తుందనుకున్నారు. కానీ 23 రోజులైనా ఇప్పటికీ స్పష్టత లేదు. మంగళవారం నాటి సుప్రీంకోర్టు విచారణలో తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేయడంతో ఆ పార్టీలో నీరసం అవహించింది. ఆ కేసులో చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు వినిపిస్తున్న వాదనల పట్ల కోర్టు సుముఖంగా లేదని న్యాయనిపుణులు అంటున్నారు. అందుకే ఆ కేసును సోమవారానికి వాయిదా వేసినట్లు వివరిస్తున్నారు. అంతేగాక సిఐడి వినిపిస్తున్న వాదనలు నేపథ్యంలో బాబుపై ఉన్న కేసును క్వాష్ చేసే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని నడపడం అంటే ప్రత్యర్థిని ఎదుర్కోవడమే. పార్టీలోని ఏ నాయకుడు ముందుకు వచ్చినా బండారు సత్యనారాయణ లాగా అరెస్ట్ కావచ్చు లేక మరో ఇరకాటంలో పడవచ్చుననే భయం ఉంది. ఏదిఏమైనా ప్రత్యర్థి మాత్రం వరుసగా దాడులు చేస్తూనే ఉన్నాడు. బాబు తరువాత చినబాబుపై కేసులు, బండారు సత్యనారాయణ అరెస్ట్ తదితర అంశాలను బటి చూస్తే టీడీపీని భారీ స్థాయిలో టార్గెట్ చేసేనట్లు అర్థమవుతోంది. ఈ క్రమంలో పార్టీని నడిపించేది ఎవరు... ఎవరు..?

నందమూరి ఆడపడుచు బ్రాహ్మణి.. టీడీపీని లీడ్ చేయబోతున్నారని అంటున్నారు. బాలకృష్ణ, అచ్చెన్నాయుడు, భువనేశ్వరి వంటి వారికంటే బ్రాహ్మణి అయితేనే కరెక్ట్ అని పలువురు సీనియర్లు నమ్ముతున్నారంట. ఈ నేపథ్యంలో నారా బ్రాహ్మణి టీడీపీ పగ్గాలు చేపట్టబోతున్నారని సంకేతాలిస్తున్నారు. పార్టీలోని కొందరు సీనియర్లు పార్టీ వ్యవహారాలపైనా, సమకాలీన రాజకీయాలపైనా బ్రాహ్మణికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఇక చంద్రబాబు తరువాత లోకేశ్ అరెస్ట్ ఖాయమని మంత్రులు చెబుతున్నారు. ఈ సమయంలో బ్రాహ్మణి పాత్ర కీలకం కానుంది. ఇప్పటికే రాజమండ్రిలో చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా ర్యాలీల్లో పాల్గొంటున్న బ్రాహ్మణి తొలి సారి వైసీపీ పైన నేరుగా విమర్శలు చేసారు. అదే సమయంలో ఏ రోజు బయటకు రాని భువనేశ్వరి బయటకు వచ్చారని.. రాష్ట్ర ప్రజలంతా తమ కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. రేపు లోకేశ్ ను అరెస్ట్ చేసినా భయపడే ప్రసక్తే లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. దీని ద్వారా బ్రాహ్మణి ఏ పరిణామాలనైనా ఎదుర్కోవటానికి సిద్దంగా ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఇందుకోసం పార్టీ లో బ్రాహ్మణికి కీలక బాధ్యతలు అప్పగించేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. నారా బ్రాహ్మణి ప్రజల్లోకి వెళ్తే సానుకూలత పెరుగుతోందని టీడీపీ అంచనా వేస్తోంది. బ్రాహ్మణి ఇప్పటి వరకు రాజకీయంగా ఎప్పుడు మాట్లాడలేదు. హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్టు కార్యకలాపాలకే పరిమితం అయ్యారు. ఇప్పుడు చంద్రబాబు అరెస్ట్ తో బువనేశ్వరితో కలిసి నిరసన ర్యాలీల్లో పాల్గొంటున్నారు. ఇక, ప్రచారం సాగుతున్నట్లుగా లోకేశ్ అరెస్ట్ జరిగితే బ్రాహ్మణి ఈ అరెస్టుల వ్యవహారామే ప్రచారాస్త్రంగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీలో బ్రాహ్మణి పాత్ర ఎలా ఉండాలి.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనేది రానున్న రోజుల్లో చోటు చేసుకొనే పరిణామాల ఆధారంగా నిర్ణయించనున్నారు. దీంతో, రానున్న రోజుల్లో ఏపీ రాజకీయాల్లో..ముఖ్యంగా టీడీపీలో కీలక పరిణామాలు చోటు చేసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# మా పిల్లలకు.. చదువు చెప్పండి సారూ..!

**ప్యాపిలి అక్టోబరు3(ప్రభాతవార్త):** అడవి బిడ్డలకు అక్షరాలను నేర్పాలనే సంకల్పంతో, ఆశయాలతో లక్షలాది రూపాయలతో గిరిజన ఆశ్రమ పాఠశాలలను పాలకులు ఏర్పాటు చేశారు. కేవలం గిరిజన తెగల వారిక కోసం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలల్లో నిర్లక్ష్యం తాండవిసో ్తంది. పాఠశాలలో ప్రభుత్వం నిర్ధేశించిన మెను అమలు కాకపోవడం వల్ల గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందని ద్రాక్షలా ఊరిస్తున్నది. ఆర్భాటంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసిన పాలకులు వాటి నిర్వహణను గాలికి వదిలేశారు. పాఠశాలలో చదవాలి ్సన పిల్లలు బడికి వెళ్లకుండ బయట పోలం పనులకు వెళ్ళిపోతున్నారు. పాఠశాలకు హజరై విద్యాబుద్దులు నేర్పాల్సిన అయ్యవార్లు సెలవులు ముద్దు...విద్యాబోధన వద్దు అన్నరీతిలో వ్యవహరిస్తున్నారు. బడి బయట పిల్లలు ఉన్నప్పటికి వారికి అవగాహన కల్పించి పాఠశాలకు తీసుకుని రావాల్సిన గురువులు పట్టించుకోకుండ గాలికి వదిలేశారు. ప్యాపిలి మండలంలోని మారుమూల గ్రామమైన సితమ్మతాండలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్దులకు అందని పౌష్టికాహారం, విద్యపై ప్రభాతవార్త కథనం. మండలంలో కొండ ప్రాంతమైన సీతమ్మతాండ ప్రాంతంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలో కేవలం 27 మంది విద్యార్దులు ఉన్నారు. పాఠశాలకు రెగ్యులర్ వార్డెన్ లేకపోవడం శోచనీయం. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్ధీ, విద్యార్దులకు మెను అమలు చేయడం లేదు. దీనితో విద్యార్దులకు భోజనం అంతంత మాత్రంగానే అందుతున్నదని తల్లితండ్రులు వాపోతున్నారు. పాఠశాలకు వెళ్లకుండ గిరిజనుల పిల్లలు పోలం పనులకు వెళ్ళిపోతున్నారు. పలక బలపం చేతపట్టి అక్షరాలను నేర్చుకోవాల్సిన గిరిజన తెగ పిల్లలు పలుగు, పారపట్టి పోలం పనులకు వెళ్లడం దారుణం. ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధా ్యయులు మాత్రం పనులకు వెళ్ళుతున్న పిల్లలను చూసి చూడనట్లు వ్యవహరించడంతో పాటు బడికి వస్తేనే పాఠాలు చెపుతామనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. సితమ్మతాండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్దులు తక్కువగా ఉండటంతో చదువు కూడ అంతంత మాత్రంగానే ఉందనే అభిప్రాయాన్ని తాండవాసులు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్దుల సంఖ్యను పెంచాల్సిన గురువులు మాత్రం డిప్యూటేషన్‌లు, సెలవులపై మాత్రమే శ్రద్ద చూపడం దారుణం. గిరిజన ఆశ్రమ పాఠశాలలో కేవలం 27 మంది విద్యార్దులు మాత్రమే ఉన్నారంటే పరిస్థితి ఏవిధంగా అర్థం చేసుకోవచ్చు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు కూడ పట్టించుకోవడం లేదు. ఆశ్రమ పాఠశాలలో తమ పిల్లలకు చదువు చెప్పండి సారూ అంటూ విద్యార్దుల తల్లితండ్రులు వేడుకుంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సీతమ్మతాండ ఆశ్రమ పాఠశాలలో విద్యార్దుల సంఖ్యను పెంచి మెను ప్రకారం ఆహరాన్ని అందించి నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరారు.

# గంజాయి, మాదకద్రవ్యాలపై.. ఉక్కుపాదం..!

**(తరువాయి)** పోలీస్‌స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు దిశ, ఈవ్‌టీజింగ్, లోన్‌యాప్స్‌పై అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బందికి తెలిపారు. పోలీస్ స్పందనలో వచ్చిన జెకెసి పిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణిత గడువులో పరిశీలించి వాటిని ఎస్పీ కార్యాలయానికి పంపాలన్నారు. సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని అపరిచితల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారుల హెల్మెంట్ ధరించాలని తద్వారా మరణాల రేటు తగ్గుతాయని మలుపుల వద్ద ప్రమాదపు సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్‌లకు అదేశించారు. ఈయన వెంట తాలూక సిఐ రవీంద్ర, బండిఆత్మకూరు ఎస్ఐ మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కోసం మాట్లాడితే ఎన్ఐఎ నోటీసులా..?



**ఆదోని,అక్టోబరు 3,ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా మానవహక్కుల కోసం ఉద్యమిస్తూ మానవ హక్కుల పరిరక్షణ కోసం మాట్లాడితే ఎన్ఐఎ నోటీసులా..?సిగ్గుచేటు అని ఏపిడిఎ కన్వీనర్ ఆదినారాయణ అన్నారు. సుదీర్ఘకాలంగా మానవ హక్కుల కోసం ఉద్యమిస్తున్న మానవ హక్కుల వేదిక(హెచ్ఆర్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది యుజి శ్రీనివాసులు ఇంటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ మొన్న దాడి చేయడం ప్రజాస్వామ్య హక్కులకే భంగం అని ఏపిడిఎ,ఏపిఆర్సిఎస్,ఏఐఎఫ్టియు,పిఒడబ్ల్యు(స్త్రీ విముక్తి) నాయకులు మంగళవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఇది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామిక వాదులు అందరు ఈ చర్యను నిరసించాలని పిలుపునిచ్చారు. యుజి శ్రీనివాసులు మాతో కలిసి పనిచేస్తున్నారని ఏ రోజు కూడా చట్ట వ్యతిరేక,దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదన్నారు. ప్రజల తరుపున మాట్లాడే వాళ్లను ఉండనివ్వొద్దనే ఉద్దేశంతో ఈ నోటీసులు ఇస్తున్నారన్నారు. ఏపిఆర్సిఎస్ జిల్లా కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ ఒక సాదాసీదా మనిషికి పైగా మానవ హక్కుల కోసం పనిచేసే కార్యకర్తకు నోటీసులు ఇవ్వడం ఈ ప్రభుత్వాల దివాళాకోరుతనమన్నారు. పిఒడబ్ల్యు(స్త్రీ విముక్తి) రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ,ఏఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంగన్నలు మాట్లాడుతూ యుజి శ్రీనివాసులు ఎన్ఐఎ నోటీసులు,సోదాల పేరుతో ఇంటిపై మూకుమ్మడి దాడి ఘటన ప్రజాస్వామ్య విలువలకు భంగం అన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేయడం కోసం మానవ హక్కుల కోసం మాట్లాడే వారికి నోటీసుల పేరుతో భయపెట్టే ప్రయత్నం మానుకోవాలని కోరారు.

## శనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తుగ్గలి,అక్టోబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన గ్రామంలో ప్రభుత్వం రాయితీతో రైతులకు అందిస్తున్న శనగ విత్తనాలను పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్‌తో కలిసి రైతులకు పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఉపయోగపడే విత్తనాలు,ఎరువులు రాయితీతో అందిస్తున్నారన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచప్ప,ఎంపిటిసి శ్రీదేవి,స్థానిక వైసిపి నాయకులు రాతన మోహన్‌రెడ్డి,కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా,సురేష్,నరసింహ,విద్యాకమిటీ చైర్మన్ కోదండ రాముడు,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,రాంపల్లి నాగభూషణంరెడ్డి,మారెళ్ల సింగల్ విండో అధ్యక్షుడు అట్లా గోపాల్‌రెడ్డి,శభాష్‌పురం లరాఘువరెడ్డి,విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్,వాలంటీర్లు,రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవతరగతి మూల్యంకన సొమ్మును వెంటనే చెల్లించండి

**కరూ ్నలు విద్య, అక్టోబరు 3, ప్రభాతవార్తః** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యంకన సొమ్మును వెంటనే ఉపాధా ్యయులకు చెల్లించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు రామశేషయ్య, పరీక్షల సహాయ కమిషనరు చంద్రభూషణరావును కలిసి విజ్ఞాపన పత్రం ఇచా ్చరు. పరీక్షలు మూల్యాంకనం జరిగిన అరునెలలు గడుస్తున్నా ఇప్పటికి చెల్లించకపోవడం సిగ్గుచేటని జిల్లా విద్యాధికారి పూర్తిగా విఫలమయ్యారని సమర్థులైన సిబ్బందిని పరీక్షల విభాగానికి నియమించకపోవడం సిగ్గుచేటని బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు రామశేషయ్య అన్నారు. సహాయ కమిషనరు మాట్లాడుతూ ఉపాధ్యా యులకు చెల్లించాల్సి న మూల్యాంకనం సొమ్ముచెల్లించడంలో జాప్యం జరిగినందుకు చింతిస్తున్నామని ఇప్పటికే 75 శాతం ఉపాధా ్యయులకు చెల్లించామని నిధుల కొరత లేదని మూడు సబ్జెక్టులకు సంబంధించిన రూ.8 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉందని మూడు నాలుగు రోజుల్లో చెల్లిస్తామన్నారు. సహాయ కమిషన్ మాట నిలుపుకోలేకపోతే నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

## ప్రజా సంఘాల ఆద్వర్యంలో బ్లాక్ డే

**ఆస్పరి,అక్టోబరు 3,ప్రభాతవార్త :** నల్లచట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దులలో లఖీంపూర్ కేరీ ఘటనలో చనిపోయిన ఐదుమంది వీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్దం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెవి నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఆస్పరి చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నల్ల రిబ్బను కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతుల పోరాటంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల రైతులను మోసం చేయడమేనని అన్నారు. 2022నూతన విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని,రైతులపై కేసులు ఎత్తివేయాలని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు,వ్యకాస నాయకులు హనుమంతు,బాలకృష్ణ,రంగస్వామి,మల్లేష్,మధురెడ్డి,రామాంజనేయులు, రంగప్ప,ఈరన్న, పదల వీరేష్,శివ,లక్ష్మన్న,సురేంద్ర,నరేంద్ర,ఏసేపు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవిన్యూ సర్వీసెస్ రాష్ట్ర కార్యదర్శిగా శూలం విజయశేఖర్

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 3, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ రాష్ట్ర సంఘం కొరకు ఈనెల 30వ తేది విజయవాడ రెవిన్యూభవన్ నందు జరిగిన ఎన్నికల్లో నంద్యాల జిల్లా నుంచి శూలం విజయశేఖర్ తహాశీల్దార్ గోస్పాడు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎను ్నకోబడ్డారు. 1వ తేదిన వ ఇజయవాడలోని తుమ ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగిన 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నందు కొత్తగా ఎన్నికకాబడ్డ రాష్ట్ర కార్యవర్గం బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా సభ్యులందరు ప్రమాణస్వీకారం చేశారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు గారి కార్యవర్గంలో 2023-26 పదవీకాలానికి వీరు కొనసాగుతారు. ఈసందర్భంగా విజయశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన బొప్పరాజు వెంకటేశ్వర్లుకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామేశ్వర్‌రెడ్డి, రామచంద్రారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

**కౌతాళం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాపురం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ శిల్పారెడ్డి అన్నారు.మంగళవారం గ్రామంలో గ్రామానికి చెందిన ప్రజలతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యలు,వీధిలైట్లు,సి సి రోడ్లు తదితర మౌళిక సదుపాయాలు త్వరలోనే కల్పిస్తామన్నారు.ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.సిఎం జగన్ అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిఅబ్దుల్ వాహిద్,విఆర్ఓ రామాంజినేయులు,ఉప సర్పంచ్ రామాంజినేయులు,ఎంపిటిసి సౌభాగ్యమ్మ,నాయకులు అయ్యప్పరెడ్డి,రాఘవరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,పామరెడ్డి,దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6న కోడుమూరులో జాబ్ మేళా

**కోడుమూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ నెల 6వ తేదిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రొగ్రాం (ఏపిఎస్ఎస్‌డిసి) ఆద్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని కాళాశాల ప్రిన్సిపాల్ యు.పద్మావతి తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 13 కంపెనీలకు చెందిన ప్రతినిధులు వస్తున్నారని, రాష్ట్ర స్కిల్ హబ్ వారు నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న వారు ఈ ప్రొగ్రాంకు వారు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు పొందవచ్చాన్నారు.

## కలకలం రేపుతున్న డ్రగ్స్,గంజాయి

**పత్తికొండ,అక్టోబరు 3,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో డ్రగ్స్,గంజాయి అమ్మకాలతో కలకలం రేగుతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని 15వ వార్డులో డ్రగ్స్,గంజాయి అమ్ముతున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. డ్రగ్స్,గంజాయి మత్తులో పడి యువత పెడదారి పడుతుందని పలువురు మండిపడుతున్నారు. 15వ వార్డులో ఎక్కువగా నాటుసారా,గంజాయి,డ్రగ్స్ దొరకడంతో యువత ఇందుకు బానిసై మరణిస్తున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతోనే పట్టణంలో యధేచ్చగా డ్రగ్స్,గంజాయి,నాటుసారా అమ్ముతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. యువత ప్రాణాలు తీసే డ్రగ్స్, గంజాయి,నాటుసారాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పత్తికొండ టౌన్ సిఐ మురళీమోహన్‌ను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా గత వారం క్రితం గుంతకల్ నుండి డ్రగ్స్,గంజాయి పట్టణానికి సప్లయ్ అవుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని దీంతో అనుమానం ఉన్న వ్యక్తులకు కౌన్సిలింగ్ కూడా ఇచ్చినట్లు తెలిపారు. పట్టణంలో అనుమానం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.

## కెజిబివి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

**హొళగుంద,అక్టోబరు 3,ప్రభాతవార్త :** కెజిబివి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెజిబివిలో ప్రిన్సిపల్ మెనూ పాటించకుండ,విద్యార్థినీల తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతిరోజు ప్రిన్సిపల్ నాణ్యమైన టిఫిన్,భోజనాలు అందించాల్సి ఉన్నప్పటికీ ఏరోజు కూడా నిబంధనలు పాటించిన దాఖలాలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. స్వతహాగా నియమ,నిబంధనలు తయారు చేసుకుని ఆమె చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారన్నారు. నిత్యావసర వస్తువులు అందించే ఏజెన్సీలతో లోపాయికారి ఒప్పందం వల్ల నాణ్యత,పరిమాణం లేని సరుకులతో పిల్లల వంటలు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కెజిబివిలో చదివే పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రుల పట్ల ప్రిన్సిపల్ దురుసుగా ప్రవర్తించడమే కాకుండ అవమాన పరుస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను జైలులో వదిలామా..లేక కెజిబివిలో వదిలామా..అనే అనుమానం కలుగుతుందన్నారు. తక్షణమే ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పప్పు శనగలు పంపిణీ ప్రారంభం

**ఆదోని రూరల్,అక్టోబరు 3,ప్రభాతవార్త :** ఆదోని మండలంలో ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పప్పుశనగ విత్తనాలను నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయాధికారి అశోక్ కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40శాతం సబ్సీడీతో రైతులకు శనగ విత్తనాలు ఆర్‌బికె ద్వారా మంగళవారం నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శనగ పంట వేసుకోబోయే రైతులు ఆయా రైతుభరోసా కేంద్రాలలో విఏఏలను సంప్రదించి పేర్లు నమోదు చేసుకుని శనగ విత్తనాలను పొందాలని కోరారు. క్వింటం ధర రూ.8100లు కాగా సబ్సీడీ రూ.3240లు పోను రైతు వాటా రూ.4860లు నిర్ణయించినట్లు తెలిపారు.

## భవ్యశ్రీని హత్య చేసిన వారికి ఉరిశిక్ష విధించాలి

:- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య

**హొళగుంద,అక్టోబరు 3,ప్రభాతవార్త :** భవ్యశ్రీని హత్య చేసిన వారికి ఉరిశిక్ష విధించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య,తెదేపా సాధికార సమితి కన్వీనర్ వడ్డే వెంకటేష్,వడ్డెర సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం హొళగుందలోని వడ్డెర సేవా సమితి ఆద్వర్యంలో చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డే భవ్యశ్రీ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ బాలిక భవ్యశ్రీ హత్య జరిగి 15రోజులవుతున్నా అధికార ప్రభుత్వం నింధితులను ఎందుకు గుర్తించి శిక్షించడం లేదని ప్రశ్నించారు. బిసి సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికలను అత్యంత కిరాతకంగా హత్య చేస్తే మహిళా కమీషన్ చైర్మన్ కూడా స్పందించడం లేదన్నారు. హోం శాఖ మంత్రిగా మహిళ ఉండి కూడా ఆ కుటుంబానికి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇలాంటి వారు వెంటనే పదవి నుండి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులస్తులు,ఆడబిడ్డలపై దాడులు,దౌర్జన్యాలు,హత్యలు,అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ఇప్పటికైనా భవ్యశ్రీ నింధితులను తక్షణమే శిక్షించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,రూ.50లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సేవాసమితి జిల్లా కార్యదర్శి రామకృష్ణ,మండల వడ్డెర సేవా సమితి మండల అధ్యక్షులు ఎర్రిస్వామి,ఉపాధ్యక్షులు మారెప్ప,కార్యదర్శి విశ్వనాథ్,సభ్యులు హనుమంతు,లక్ష్మీ,స్వామి, కాలప్ప,శేఖన్న,సురేష్,శీనప్ప, నాగేంద్ర,వెంకటేష్, పాండు,రాము,వీరాంజినేయులు,పాపరాముడు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష

**ఆస్పరి,అక్టోబరు 3,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికి సంపూర్ణ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని డాక్టర్ రఘురాంరెడ్డి,ఈఓఆర్‌డి సూర్యనరసింహారెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో సర్పంచ్ శ్యామలమ్మ ఆద్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు సేవలందించేందుకు ఎంబిబిఎస్ డాక్టర్లు గ్రామానికే వచ్చారన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవలు అందించడంతో పాటు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నిధి కింద అనారోగ్యానికి గురైన వారికి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో విద్య,వైద్యంతో పాటు ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో దాదాపుగా 320మందికిపైగా సేవలందించామన్నారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికి సేవలందించేందుకు సిఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకంలో గర్భిణిస్త్రీలు, చిన్నపిల్లలు,వృద్దులకు సేవలు అందిస్తారన్నారు. ఈ సేవలను డాక్టర్లు రఘురాంరెడ్డి,దుర్గాభాయ్‌లు సేవలందిస్తారన్నారు. ఆస్పరి మండలంలో సెప్టెంబరు 30నుండి అక్టోబరు 28వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిటిసి వీణారెడ్డి,ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ బొబ్బిలి ద్రాక్షయాణిరెడ్డి,ప ంచాయతీ కార్యదర్శులు జమ్లానాయక్,శ్రీలక్ష్మి,విఆర్ఓ సుప్రియ,వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి,ఎల్లప్ప, డిష్ హనుమంతు,దస్తగిరి,కాశీం,హైస్కూల్ హెచ్ఎం మహమ్మద్ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిన సిఎం

**మంత్రాలయం,అక్టో బర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక రాఘవేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలన్నారు.అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన స్టాల ్స‌ను పరిశీలించారు.ప్రభుత్వం కల్పిస్తున్న వైద్యసేవలపై వృద్దులను,వికలాంగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పలువురికి దృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కాకార్యక్రమంలో ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,తహాశిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ మణిమంజరి,ఈఓఆర్‌డి ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు నాగలక్ష్మి,భాగ్యలక్ష్మిభాయి,ఏపిఓ తిమ్మారెడ్డి,మల్లికార్జున,రాఘవేంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఏఇ సారు ప్రాణాలు కాపాడండి కౌన్సిలర్ ఆందోళన

**నందికొట్కూరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** విధ్యుత్ ఏఇ సారు 15వ వార్డులో విధ్యుత్ స్థంభం వాలిపోయింది. దీనిపై మీకు రెండు నెలలుగా చెబుతున్నాం అయిన ఎవరు పట్టించుకోలేదు, అది ఎప్పుడు కూలి పోతుందో తెలియదు వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రాణాు కాపాడాలని 15వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణమ్మ ఆంధోళన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకర్లతో ఆమె మాట్లాడుతు విధ్యుత్ అధికార్లకు రాత పూర్వకంగా, ఫోన్ ద్వారా, వాట్సాఫ్ ద్వారా తెలియజేసిన అధికారులు పట్టించుకోవడంలేదని, నాకు ఓట్లు వేసిన ప్రజలు నిలదీస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి సమస్యను పరిష్కారించాలని కౌన్సిలర్ కోరారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**హొళగుంద,అక్టోబరు 3,ప్రభాతవార్త:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శీభారాణి,వైద్యుడు న్యూటన్‌లు అన్నారు. మంగళవారం గర్భిణులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శీభారాణి మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. అలాగే సజ్జలు,రాగులు,జొన్నలు,కొర్రలు, గోధుమలతో త్వరగా జీర్ణం అవుతాయన్నారు. శరీరానికి తగినంత నీరు తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంచుతాయనా ్నరు. మలబద్దకాన్ని నిరోధిస్తూ మనసుకు అహ్లాదాన్ని,ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. గైనమిక్ కలిగి ఉండడం వలన శరీరంలో తక్కువ చక్కెర ఉత్పత్తులు చేస్తాయన్నారు. గుండె నొప్పి,మైగ్రేన్‌ను నివారిస్తాయన్నారు. విటమిన్ కలిగి ఉండడం వలన శరీరంలో కొలెస్ట్రాలు తగ్గుతాయన్నారు. గుండె సంబంధిత జబ్బులు నివారిస్తాయన్నారు. అంగన్‌వాడి టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**వెలుగోడు,అక్టోబరు3,ప్రభాతవార్త :** జగనన్న సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని వైద్యాధికారులు డా॥ వెంకటరమణ,కాంతారావు తెలిపారు.మంగళవారం అబ్దుల్లాపురం గ్రామం నందు వైద్యాధికారులు జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ జగనన్న సరక్షా కార్యక్రమంలో బాగంగా 418 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసాద్,జహిర్‌వలి,ఎంపిహెచ్‌వో శ్రీనివాసులు,దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శనగవిత్తనాలు సబ్సీడీకి పంపిణీ - ఏఓ



**పగిడ్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్త :** రైతులకు శనగవిత ్తనాలు సబ్సీడీకి పంపిణీ చేసేందుకు సిబ్బందా వుంచామనీ మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్ అన్నారు. స్థానిక మండల వ్యవసాయ కార్యక్ర మంలో మంగళవారం అయన మాట్లాడుతూ రబీ 2023-24సంవత్స రానికిసంబందించి మండలానికి 350 క్వింటాళ్ల శనగలు కేటాయించడం జరిగిందన్నారు. ఒక క్వింటాలు ధర రూ.8100గాను సబ్సీడీ రూ. 3240లు పోను రైతువాటా 4860లు చెల్లించాలనీ అన్నారు. ఒక రైతు గరిష్టంగా ఐదు ఎకరాలకు 10ప్యాకెట్లుఇవ్వడం జరగుతుందన్నారు. 20కేజీల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయనీ కావలసిన రైతులు అధార్‌కార్డు, ఫోన్‌నంబరు తో స్థానిక రైతుభరోసా కేంద్రంను సంప్రదించాలనీ అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ కోరారు.

## అండర్-19 ఖోఖో క్రీడకు ఏఎస్ కళాశాల విద్యార్థులు ఎంపిక

**తుగ్గలి,అక్టోబరు 3,ప్రభాతవార్త:** అండర్-19 ఖోఖో క్రీడలకు తుగ్గలిలోని ఏఎస్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు కర్నూలులో జరిగిన సెలక్షన్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అండర్-19ఖోఖోకు ఎంపికవడం జరిగిందని ఆ కళాశాల కరస్పాండెంట్ గుర్రాల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సి సౌజన్య,టి ఐశ్వర్య,వి రాజశేఖర్,బి అనిల్‌లు రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుర్రాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు చదువులో రాణిస్తూ క్రీడల పట్ల మంచి ఆసక్తి కలిగి జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖోలో అత్యుత్తమ నైపుణ్యం కనబరిచి రాష్ట్ర స్థాయి అండర్-19 ఖోఖో క్రీడలకు ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను ఆయన,కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ తిప్పయ్య,ఇంటర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష,వ్యాయామ ఉపాధ్యాయుడు ఇమ్రాన్‌తో పాటు పలువురు ఉపాధా ్యయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్‌డే

**ఆలూరు,అక్టోబరు 3,ప్రభాతవార్త :** మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం కార్మిక సంఘాలు బ్లాక్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి నారాయణ స్వామి,ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు ఆద్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లఖీంపూర్ కేరీ ఘటన జరిగి నేటికి రెండేళ్లు పూర్తవుతున్నా మోడీ ప్రభుత్వం నింధితులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండ చనిపోయిన రైతు కుటుంబాలకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పోరాటానికి తలొంచి మూడు నల్లచట్టాలను రద్దు చేస్తున్న సందర్భంగా దేశ రైతాంగానికి క్షమాపణలు చెబుతూ నింధితులను కఠినంగా శిక్షిస్తామని,పదవుల నుండి తొలగిస్తామని చెప్పిన మాటలు కేవలం కంటి తుడుపుకేనని వారు మండిపడ్డారు. తొమ్మిదేళ్ల మోడీ పాలనలో లక్షలాది రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. 2013-14లో ఎంఎ స్వామినాథన్ కమీషన్,భూపేంద్రసింగ్ హుడా కమీషన్,జయతీ ఘోష్ కమీషన్ సిఫారసు మేరకు కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాకీర్,మైనా,గోవర్ధన్,నాయకులు తదితరులున్నారు.

## వలంటీర్ హత్య కేసులో.. తండ్రి, కొడుకు అరెస్ట్..!

హెడ్‌కానిస్టేబుల్ సుదర్శన్, కానిస్టేబుల్ ఆంజనే యులు, హోంగార్డు గోవర్ధన్‌లు టీంగా ఏర్పడి కేసును చేధించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో హత్య చేసేందుకు వాడిన గొడ్డలి, కాల్చిన బట్టలు, తండ్రి, కొడుకును మీడియాకు చూపించి డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు శ్రీనివాసనాయక్, విక్రమసింహ వివరాలను వెల్లడించారు. రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసముంటున్న ఈరమ్మ కుమారుడు హరిబాబు భరత్‌నగర్ సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. అదే కాలనీలో ఉన్న భీమన్న భార్యను మృతుడు హరిబాబు వెంటపడి వేధించేవాడని, పలుమార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోలేదన్నారు. గణపతి వేడుకల్లో కూడా వేధించడం చూసి సరైన సమయం కోసం వేచి చూసి గత నెల 20వ తేదీన రాత్రి హరిబాబు కదలికలు భీమన్న గమనించాడు. కాలనీ పక్కన ఉన్న టీచర్ కాలనీ వెనక హరిబాబు బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి మంచంపై పడుకున్నాడు. భీమన్న మాయమాటలు చెప్పి మరలా అదే ప్రాంతానికి వంక వద్దకు పిలిచాడు. అప్పటికే తెచ్చుకున్న గొడ్డలితో హరిబాబు తలపై విచక్షణారహితంగా నరికి, చనిపోయాడని నిర్ధారించుకుని గొడ్డలిని అక్కడే ముళ్ల పొదల్లో పడేసి ఇంటికి వెళ్లిపోయాడు. చంపిన విషయాన్ని తండ్రి ఈరన్నకు తెలపగా, అతని సలహాపై హత్య చేసిన సమయంలో వేసుకున్న బట్టలను వెంటనే కాల్చి పారేయాలని తండ్రి తెలిపాడు. హత్య చేసినందుకు భీమన్నను బట్టలను కాల్చాలని సలహా ఇచ్చిన తండ్రి ఈరన్నను ముద్దాయిలుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరినీ పోలీసులు గాలిస్తున్నారని తెలుసుకుని ముద్దాయిలు మండిగిరి వీఆర్వో రాజశేఖర్ ఎముందు లొంగిపోయారని, వారిని పోలీసులు ముందు ఉంచగా విచారించి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి గొడ్డలి, కాల్చిన బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు డీయస్పీ తెలిపారు. కేసు చేధించినందుకు పోలీసులను డీయస్పీ అభినందించారు.

